"కార్పొరేట్ "ఒత్తిడి..!

-పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిదే ..జ్వరం వచ్చినా పంపేది లేదు

-నిబంధనలు గాలికొదిలిన కార్పొరేట్ విద్యాసంస్థలు

-ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులపై ఒత్తిళ్లు

-ర్యాంకుల కోసం..రాత్రింబవళ్లు తరగతులు నిర్వహణ

-మానసిక ఒత్తిడికి గురవుతున్న ఇంటర్ విద్యార్థులు



హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: ఎల్‌కేజీ నుంచే ఐఐటీ వరకు స్పెషల్ టీచింగ్ ఇస్తూ..దేశంలోనే గొప్ప పేరును సంపాదించుకున్న మన కార్పొరేట్ కాలేజీలు అందుకు తగ్గట్టుగా విద్యార్థులను పీల్చి పిప్పిచేస్తున్నారు. ఏడాది పొడవునా..చదువులు పరీక్షలంటూ రకరకాల ప్రయేగాలు చేస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురిచేస్తున్నారు.మరికొద్దిరోజుల్లో టెన్త్, ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతుల పేరుతో కొన్ని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నాయి. పరీక్షలు పూర్తయ్యేవరకు ఒక్కరోజుకూడా సెలవులిచ్చేది లేదంటూ ఆదివారం కూడా తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఎవరికీ చెప్పుకోలేక..అటు చదవలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థులంటే తమ కళాశాలలకు ర్యాంకులు తెచ్చే సాధనాలుగా చూస్తున్నారు. ఇటీవల నగరంలోని కొన్ని కార్పొరేటర్ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు విరామం లేకుండా రాత్రి బవళ్లు పుస్తకాలతోనే కుస్తీ పట్టిస్తున్నారు. ఆటలకు కనీసం ఒక్క గంటకూడా కేటాయించడం లేదు. ఆటలు,డ్రాయింగ్,నృత్యం ,గ్రంథాలయం వంటివి కాగితాల్లోనే చూసిస్తున్నారు. చాలా కాలేజీల్లో విద్యార్థులు నిత్యం పుస్తకాలతోనే గడుపుతున్నారు. పాఠ్యాంశాలు పూర్తికావటం లేదని ,విద్యార్థులు వెనకబడిపోతున్నారని అందకే సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యాలు తెలుపుతున్నాయి. మంచి ర్యాంకులు రావాలంటే విద్యార్థులపై కొంత ఒత్తిడి తప్పదని పేర్కొంటున్నారు. దీంతో తీవ్ర ఒత్తిళ్లకు గురై ఏదోఒక ప్రాంతంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది ఓవిద్యార్థి తమ కళాశాల తరగతులు నిర్వహిస్తుందంటూ ఓవిద్యాసంస్థకు చెందిన విద్యార్థులు చేతిని గాయపరచుకున్నారు. ఇలాంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల్లో మార్పురావడం లేదని విద్యారంగ నిపుణులు అంటున్నారు.

ఇంటికెళ్లేది లేదు ..

పరీక్షలు పూర్తయ్యే వరకు ఒక్కరోజు కూడా సెలవులేదంటూ విద్యార్థులను విద్యాసంస్థల్లోనే ఉంచుతున్నారు. కనీసం వారాంతపు సెలవులను విద్యార్థులకు ఇవ్వడం లేదు. ప్రత్యేక తరగతుల పేరుతో నిరంతరం తరగతులు నిర్వహిస్తుండటంతో జైల్లో ఉన్నట్లుగా ఉందని పలువురు విద్యార్థులు తెలుపుతున్నారు.జ్వరం వచ్చినా తరగతులకు హాజరవుతున్నామని తెలుపుతున్నారు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న పలువురు విద్యార్థులు ఎవరికీ చెప్పకుండా అక్కడి నుండి బయటకికి వచ్చేస్తున్నారు.రోజుకు ఎన్నిగంటలు తరగతులు జరగాలి..ఎంతసేపు విరామం ఇవ్వాలి.. తదితర నిబంధనలను గ్రేటర్ పరిధిలోని చాలా కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టించుకోవట్లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. విద్యార్థులు ఇష్టంతో ప్రమేయం లేకుండా...ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహిస్తున్నారని పలువురు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. గతేడాది ఇదే సమయంలో వనస్థలిపురం,కూకట్ పల్లి ప్రాంతాల్లో ఒత్తిడికి లోనై ఆత్మహత్య సంఘటనలు అందరికీ తెలిసిందే.దీంతో పలువురు తల్లిదండ్రులు కూడా తరగతులు నిర్వహణ విషయంలో ఆందోళన చెందుతున్నారు.

తూకం..మోసం

-నిండా మునుగుతున్న వినియోగదారులు

-సాధారణ కాంటా, ఎలక్ట్రానిక్ మెషిన్లలోనూ చేతివాటం

-ప్యాకేజీ సరుకుల్లోనూ అంతే

-కిరాణం నుంచి సూపర్ మార్కెట్ వరకు వీధి వ్యాపారాల నుంచి మాంసం మార్కెట్ల వరకు మోసాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఉప్పల్‌కు చెందిన బుర్రా వెంకటేశ్వర్లు సమీపంలోని ఓ కిరాణాషాపునకు వెళ్లి కిలో కందిపప్పు, అరకిలో చింతపండు, లీటర్ వంట నూనె ప్యాకెట్ కొనుగోలు చేశాడు. కంది పప్పు, చింతపండును ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్‌పై తూచి ఇవ్వడంతో కరెక్టుగానే ఉంటుందని భావించాడు. ఇంటికొచ్చాక అనుమానం రావడంతో తూకం వేసి చూశాడు. కందిపప్పు 950 గ్రాములు,చింతపండు 450 గ్రాములే ఉండడంతో అవాక్కయ్యాడు. ఇక ప్యాకింగ్ చేసిన లీటర్ నూనె ప్యాకెట్ కూడా 870 మిల్లీలీటర్లే ఉండడంతో మోసపోయానని గ్రహించాడు. ఇలా ఒక బుర్రా వెంకటేశ్వర్లనే కాదు..ఎంతో మంది నగరవాసులు దోపిడికి గురవుతున్నారు. నగరంలో చిన్న కిరాణషాపు నుంచి సూపర్‌మార్కెట్ల వరకు తూకంలో చేతివాటం ప్రదర్శిస్తుండడంతో వినియోగదారులు మోసపోతున్నారు. బియ్యం, ఉప్పు, పప్పు, కూరగాయలు, పండ్లు, మాంసం..ఇలా ఏది కొనుగోలు చేసినా కిలోకు 900-950 గ్రాములే వస్తోంది. ఇక లీటర్లలో కొనుగోలు చేసి వస్తువులైతే లీటర్‌కు 800-850 మిల్లీలీటర్లే వస్తున్నాయి. సాధారణ కాంటాతో పాటు ఎలక్ట్రానిక్ మెషిన్లలో సెట్టింగ్‌లు చేస్తూ వ్యాపారులు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. చట్టాల్లోని లొసుగులే ఆసరాగా దోపిడీ చేస్తూ తప్పించుకుంటున్నారు. వీటన్నింటినీ అరికట్టాల్సిన తూనికలు, కొలతల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రేటర్‌లో పెద్ద, చిన్నా చితకా వ్యాపార సంస్థలన్నీ కలిపి సుమారు 4లక్షలకు పైగానే ఉంటాయి. వీటిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, మోసాలను అరికట్టాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖ అధికారులపై ఉంది. అయితే వారు నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు వేస్తున్నారు. తూకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు మొదటిసారి జరిమానా విధిస్తారు. అదే తప్పు తిరిగి చేస్తే కేసు నమోదు చేసి కోర్టుకు సిఫార్సు చేస్తారు. కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అయితే కోర్టు జైలు శిక్ష విధించిన కేసులు పెద్దగా లేనట్లు తెలుస్తోంది. తక్కువ తూకం వేస్తే తూనికలు, కొలతల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ 2009 యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం కనీసం రూ.1000 నుంచి రూ.10వేల వరకు జరిమానా విధిస్తారు. ప్యాకేజీ కమోడిటీ యాక్ట్ 30 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించే వారికి రూ.2వేల నుంచి రూ.25వేల వరకు జరిమానా వేస్తారు. ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్‌లో మొత్తం నాలుగు ఆప్షన్లు ఉంటాయి. ఇందులో ఒకదాని సహాయంతో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారు. కిలోకు 50-100 గ్రాములు తక్కువగా ఉండేలా సెట్ చేస్తున్నారు. అప్పుడు ఆ ఆప్షన్ నొక్కి మెషిన్‌పై 900-950 గ్రాముల బరువు ఉంచితే అది 1000గ్రాములు (కిలో)గా డిస్‌ప్లే అవుతుంది.అంటే కిలోకు 50 నుండి 150 గ్రాముల వరకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మెషిన్‌లోని మరో ఆప్షన్‌ను నొక్కితే తూకం సక్రమంగా వస్తుంది. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సరైనా ఆప్షన్‌తో తూకం వేస్తూ వ్యాపారులు బోల్తా కొట్టిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు బయటపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్కెట్‌లో లభించే వివిధ బ్రాండ్ల నూనె ప్యాకెట్లు కూడా నిర్దేశించిన బరువు కంటే తక్కువగా ఉంటున్నాయి. లీటర్ ప్యాకేజ్‌డ్ నూనె నిబంధనల ప్రకారం ప్యాకెట్‌లో 910 మిల్లీలీటర్లు ఉండాలి. కానీ కొన్ని ప్యాకేజ్‌డ్‌లో 800-850 గ్రాములు మించడం లేదు. ఇక ఐదు లీటర్ల ప్యాకేజ్‌డ్ బాటిల్‌లో 200-280 గ్రాములు, 15 లీటర్ల ప్యాకేజ్‌డ్ బాటిల్‌లో 250-300 మిల్లీలీటర్లు తక్కువగా ఉంటోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. తక్కువ తూకం గల ప్యాకింగ్‌లు సైతం తూనికలు, కొలతల శాఖ దాడుల్లో బయటపడడమే ఇందుకు నిదర్శనం నగరంలోని పెద్ద పెద్ద దుకాణాల్లో మినహా మిగతా వాటిలో సాధారణంగా 24 క్యారెట్ల కంటే తక్కువ నాణ్యత కలిగిన బంగారాన్నే విక్రయిస్తుంటారు. వజ్రాల నగ కేవలం 18 క్యారెట్ల బంగారంతో మాత్రమే ఉంటుంది. కొందరు వ్యాపారులు 18 క్యారెట్ల ఆభరణాన్ని వినియోగదారులకు విక్రయించి 22 క్యారెట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు. 22 క్యారెట్లు, 18 క్యారెట్ల ఆభరణానికి మధ్య గ్రాముకు కనీసం రూ.500 నుంచి రూ.700 వరకు తేడా ఉంటుంది. ఈ లెక్కల కనీసం 10 గ్రాములకు రూ.5వేల నుంచి రూ.7వేల వరకు నష్టం తప్పదు. బంగారం తూచే ఎలక్ట్రానిక్ కాంటాల వెనుక త్రాసును నియంత్రించే వీల్స్ బేరింగ్‌లను మార్చు చేసే అవకాశం ఉంటుంది. బంగారం నాణ్యతను తెలిపే మెషిన్ లేకపోవడంతో వినియోగదారులు మోసాలకు గురవుతున్నారు.

ఎస్సీ రిజర్వేషన్లు ప్రస్తుత జనాభా ప్రకారం 20 శాతం పెంచాలి

- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్

ప్రసంగిస్తున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: 2024 ఎస్సీ కులగనన లెక్కల తర్వాతనే వర్గీకరణ జరగాలని, 20 రిజర్వేషన్ పెంచిన తర్వాతనే వర్గీకరణ జరగాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్, సీనియర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ సూచనలను తెలంగాణ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదని, స్థానిక ఎన్నికల ఓటు బ్యాంకు రాజకీయం కోసం తొందరపాటుగా తప్పుడు లెక్కలతో కులగణ చేసి 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేశారని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఎమరికల్ డేటా ప్రభుత్వం నిర్వహించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ తొందరపాటు చర్యని, ఇది కోర్టులో నిలబడదని అన్నారు. మందకృష్ణ బెదిరింపులకు భయపడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావుడిగా ఎస్సీ వర్గీకరణ చేయడం సరైంది కాదని, ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్ర ప్రభుత్వంలో ఉపా మెహర కమిషన్ చెప్పిన విధంగా ఆర్టికల్ 341 సవరించి వర్గీకరణ అంశాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయుటకు మోడీ ప్రభుత్వం పైన అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వర్గీకరణకు మద్దతు ఇచ్చే అన్ని వర్గాలు పోరాటాలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవన్ మింట్ కాంపౌండ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటం సుప్రీంకోర్టు తీర్పు పైన మాల మహానాడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపైన చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024 ఎస్సీ కులగన లెక్కల తర్వాతనే వర్గీకరణ జరగాలని, ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే వర్గీకరణ జరగాలి, పెరిగిన జనాభా ప్రతిపాదికన మొదటి గ్రూపు వారికి రెండు శాతం, రెండవ గ్రూపు వారికి 11 శాతం, మూడో గ్రూప్ వారికి 7 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, తమిళనాడు, పంజాబ్, హర్యానాలో వర్గీకరణ ముందు రిజర్వేషన్ పెంచి అమలు చేశారని, అదేవిధంగా తెలంగాణలో కూడా అలానే చేయాలని, దళితులందరూ ఐక్యమత్యంతో పోరాడి సామరస్యంగా సాధించుకోవాలి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడికి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఒక్క రాష్ట్రం లోనైనా ఎస్సీ వర్గీకరణ చేసే దమ్ముందా, అది లేకనే పొరుగు రాష్ట్రాల దళితులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఎం యాదయ్య, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేగరీ శివరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడతల శ్రీను, కె.లక్ష్మణ్, మన్నే కృష్ణయ్య, కంచర దాసు ఆనందరావు, పాశం వెంకటేశ్వర్లు, విశ్రాంత అధ్యాపకులు యాదయ్య, జాతీయ కార్యదర్శి మంచాల వెంకటస్వామి హైకోర్టు న్యాయవాది బండ వరప్రసాద్ రావు బేగరీ శ్యామ్, జెడ్పిటిసి సమ్మయ్య, ఇట్టమల్ల బిక్షం పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు : సిపి సుధీర్ బాబు

నేరేడ్ మెట్ ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : కిసర గుట్ట బ్రహ్మోత్సావాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన భద్రతా పరమైన చర్యలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు భవనాలు, మునిసిపల్, దేవాదాయ శాఖల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కీసర బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతంలో మద్యపానం మరియు అమ్మకం రెండిటి నిషేధాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని, గుట్ట ప్రాంతంలో ప్రాణాంతకమైన పాములు సంచరించే అవకాశం ఉంది కాబట్టి పాములు పట్టే వాళ్లను మరియు ఆలయ సమీపంలోని చెరువు వద్ద కొందరు భక్తులు ప్రమాదవశాత్తు చెరువులో పడే అవకాశం ఉంది కాబట్టి గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ అధికారులు భారీ సంఖ్యలో వచ్చే వివిధ రకాల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ చేయడానికి ఏర్పాట్లు చేయాలని, తగిన సంఖ్యలో బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రంకెన్ డ్రైవింగ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే లైట్ల వైరింగ్ వ్యవస్థ వల్ల విద్యుత్ షాక్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి అడ్మిన్ ఇందిర, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ మల్లారెడ్డి, డిసిపి శ్యామ్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి,అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బిజెపి విజయంతో సంబరాలు

హిమాయత్‌నగర్‌లో బిజెపి కార్యకర్తలు సంభరాలు

సైఫాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్‌లోగల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలు శనివారం సంభరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు టపాకాయలు కాల్చారు. మిఠాయిలు పంపిణి చేశారు. బిజెపి ఓబిసి మోర్చా సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి కేశభోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంభరాల్లో ఆనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించడం ఎంతో సంతోషకరమని, కార్యకర్తల్లో మరింతగా ఉత్సహం పెరిగిందన్నారు. వచ్చే స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్, నాయకులు సుధాకర్, వెంకటేష్, మనీలా శాంతకుమార్, కవిత, అభిషేక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు, కోడలు వేధింపుల నుంచి రక్షించండి..

-సిఎం రేవంత్‌రెడ్డికి వృద్ధ దంపతుల విజ్ఞప్తి

ప్రెస్‌క్లబ్ తమగోడు వెళ్లబోసుకున్న వృద్ధ దంపతులు బలరాం, మంగమ్మ

హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: ఆస్తికోసం కొడుకు కోడలు చేస్తున్న వేధింపుల నుంచి తమను రక్షించాలని ఓ వృద్ధ దంపతులు మీడియా ముందు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హయత్‌నగర్ కు చెందిన బలరాం, మంగమ్మలు తమ కష్టాలను వివరించారు. కనిపెంచిన తమ కుమారుడే తమను వేధిస్తుంటే జీవించలేని దుస్థితికి చేరుకున్నామని వాపోయారు. భవన నిర్మాణ కార్మికుడిగా మేస్త్రీగా చేసి సంపాదించిన ఆస్తిపాస్తులను ఇద్దరు ఆడపిల్లలకు వివాహం చేయగా మిగిలిన వాటిని కొడుకు సమానంగా పంచామని చెప్పారు. అయితే తన పెద్ద కుమారుడు, కోడలు తమకు మరింత ఇవ్వాలంటూ వేధింపులకు గురి చేశారని కన్నీరు పెట్టుకున్నారు. తమపై అకారణంగా కేసులు బనాయించి న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నారని వారి వేధింపులు తాగలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దుస్థితి నెలకొందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తమకు రక్షణ కల్పించడంతోపాటు న్యాయం చేయాలని కోరారు.

అబిడ్స్ పోలీస్ స్టేషన్ డిఐపై భార్య ఫిర్యాదు

వంజగుట్ట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : అదనపు కట్నం కోసం మానసికంగా , శారీరకంగా చిత్రహింసలు పెడుతున్నాడనిహైదరాబాద్ పోలీసు కమీషనర్ కు ఓ మహిళ ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ డిఐ నరసింహ పెళ్లై 12 ఏళ్ళు అవుతుంది. ఆయన భార్య ఈ మేరకు ఫిర్యాదు చేశారు. , తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని... అదనపు కట్నం తీసుకురాకపోతే రెండో పెళ్లి చేసుకుంటానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాప పుట్టినప్పుడు లక్షన్నర డబ్బులు , తులం బంగారం తీసుకున్నాడంటున్న భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

భక్తుల పాలిట కొంగు బంగారం ఉజ్జయినీ మహాకాళీ అమ్మ

-సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజల్లో పాల్గొన్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.

బేగంపేట ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారు అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం సికింద్రాబాద్ లోని శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నేటి నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించే కోటి కుంకుమార్చనను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా మహాకాళీ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసారు.పూజలలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి మల్లిఖార్జునగౌడ్ ,అత్తెల్లి అరుణాగౌడ్,ఆలయ ఈఓ మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆలయ కమిటీ మాజీ సభ్యులు కిషోర్‌కుమార్,రామ్మోహన్ యాదవ్, మహేందర్, అరుణ్‌భట్, ఆనంద్‌పాటిల్,నాగులు తదితరులు పాల్గొన్నారు.

కారు అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌పై కొరడా..

-చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

కార్లను తనిఖీ చేస్తున్న చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ప్రజలకు ట్రాఫిక్‌పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌స్పెక్టర్ వీరేశం వివరించారు. శనివారం నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ సూచనలు, ఆదేశాల మేరకు గా సిబ్బందితో కలిసి ఆర్టీసిక్రాస్ రోడ్స్ వద్ద టిన్టెడ్ గ్లాస్, బ్లాక్ ఫిల్మ్‌లు, సైరన్, మల్టీ టోన్డ్, మ్యూజికల్ హార్న్‌ల ఉల్లంఘనకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సైరన్-02, బ్లాక్ ఫిల్మ్11 వంటి ఉల్లంఘనదారులపై చలాన్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వీరేశం మాట్లాడుతూ కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉంటే చర్యలు తీసుకుంటామని, వాహనదారులకు భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలు ప్రమాదాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలకు మాత్రమే కాకుండా నేర కార్యకలాపాలకు కూడా దోహదపడతాయనే ఆందోళనలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోటారు వాహనాల చట్టం 1988లోని సీఎంవీ రూల్ 100, సెక్షన్లు 177, 179(1) కింద.. బ్లాక్ ఫిల్మ్ అద్దాలతో తిరిగే వాహనాలకు జరిమానాలు విధించే కార్యక్రమానికి పోలీసులు శ్రీకారం చుట్టారు. వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు వేసుకొని తిరగడంపై నిషేధం ఉందని, సుప్రీం కోర్టు ఆదేశాలు, సెంట్రల్ మోటర్ వెహికల్ రూల్ 100 ప్రకారం.. వాహనాల ముందు విండోకు 70 శాతం వెలుతురు వచ్చే విధంగా, వెనుక విండోకు 50 శాతానికి తక్కువ కాకుండా వెలుతురు వచ్చే విధంగా తయారు చేయాలని నిబంధనలు ఉన్నాయని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్లాక్ ఫిలిమ్‌ను తొలగించడంతో పాటు కేసులు

11వ తేదీన ఉపాసన సాహితీ సమార్చన

ఉపాసన సాహితీ సమర్చన కార్యక్రమం బ్రోచర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధికి ఉపాసన సంస్థ స్థాపించి తమ వంతు కృషి చేస్తున్న డాక్టర్ మహేశ్వరి– డాక్టర్ సీతాపతి వోలేటి దంపతులు ఈ నెల 11 వ తేదీన మరో సాహితీ కార్యక్రమం చేపట్టారు. గానసభలోని కళాసుబ్బారావు కళా వేదిక పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు దివాకర్ రావు , కోశాధికారి కల్యాణి లతో కలసి వారు కార్యక్రమ వివరాలు తెలిపారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై గానసభ సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమంలో పద్యకళా తపస్వి డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి రచించిన 'బృహత్ శ్రీ ధరీయం పద్య' కావ్యం ఆవిష్కరణతో పాటు ఉపాసన సన్మానించబోతున్నటున్న వివరించారు. సంస్కృత పండితుడు బంకుపల్లె రమేష్ శర్మ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు పాల్గొని కావ్యాన్ని ఆవిష్కరిస్తారని, కార్యక్రమంలో సాహితీవేత్తలు శ్రీరామ్‌నాథ్, ఎం సూర్యనారాయణ మూర్తి, ఎం దత్తాత్రేయ శర్మ, వెంకట రమణ శర్మ అవధాని, డాక్టర్ బులుసు అపర్ణ, తాతా సందీప్, గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అతిథులు గా పాల్గొంటారు.

విశ్వవ్యాప్త తెలుగు వారికి ఆత్మీయుడు రమణాచారి

రమణాచారిని సత్కరిస్తున్న డాక్టర్ కె.ధర్మారావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: విశ్వవ్యాప్త తెలుగు వారికి ఆత్మీయులు రమణాచారి అని సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం (ఇట్‌క్లా), సంస్కృతికరత్న డాక్టర్ కె.ధర్మారావు అన్నారు. శనివారం ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారికి ఇట్‌క్లా, హర్ ఆర్ట్ గ్యాలరీ సంయుక్త ఆధ్వర్యంలో అభినందన సత్కారకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు మైపాడు రాజా, పౌరాణిక నటుడు మల్లాది పెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా సేమాజసేవకు అంకితమవ్వాలి

- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న రమణాచారి దంపతులు, కొల్లినాగేశ్వరరావు తదితరులు

నాంపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : నేటి వ్యవస్థలో దుర్భర జీవితం అనుభవిస్తున్న దివ్యాంగులు, నిరుపేదలు, అభాగ్యులకు అండగా నిలుస్తూ ప్రతీఒక్కరూ సమాజసేవకు అంకితమవ్వాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. వికలాంగుల పిలుపు మాసపత్రిక, అకిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఆయన 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు దివ్యాంగులకు నిత్యావసర సరుకులతో కూడిన కెవిఆర్‌కిట్‌లను పంపిణీచేశారు. సమాజంలో ఎంతోమంది అనాథలుగా, అభాగ్యులుగా దివ్యాంగులున్నారని, వారి సంక్షేమం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషిచేయాల్సిన అవసరముందుని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వికలాంగుల నాయకులు, రమణాచారికి శుభాకాంక్షలు తెలుపడానికి విచ్చేసిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు.

వివేకానంద్‌నగర్ కాలనీ సంక్షేమ కమిటీ కార్యాలయం ప్రారంభం

వివేకానంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి8, ప్రభాతవార్త

కాలనీలో సంక్షేమ సంఘాలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా నిలవాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్‌నగర్ కాలని సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌ను స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, కాలనీ అధ్యక్షులు బొల్లు శ్రీనివాస్‌రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావును తన సీట్లు కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. కాలనీ సంక్షేమం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటు పడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కాలనీ చైర్మన్ తుంగం శ్రీనివాసరావు, రోణంకి జగన్నాథం, సత్యనారాయణ, డివిజన్ కోఆర్డినేటర్ వీరా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను కాలనీవాసులకు అప్పగించాలని డిమాండ్

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

శ్రీ వివేకానంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి చెందిన కమ్యూనిటీ హాల్‌ని కాలనీ వాసులకు అప్పగించాలని విటీమ్ అధ్యక్షులు, కాంటెస్ట్ ప్రెసిడెంట్ దేవిరెంటి మస్తాన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాలనీలోని గతంలో కమ్యూనిటీ హాల్‌గా ఉన్న స్థలంలో వార్డు కార్యాలయంగా నిర్వహిస్తున్నారని అయితే తమ కాలనీలో ప్రజలకు అన్ని విధాల వినియోగించుకునే విధంగా కాలనీకి అప్పజెప్పాలంటూ సంక్షేమ సంఘం అధ్యక్షుడిని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఈ విషయమై ప్రజా ప్రతినిధులతో అధికారులతో మాట్లాడి కాలనీకి అందుబాటులోకి తెచ్చేలా చూస్తామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి నాయకుల పర్యటన

నిజాంపేట్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేట ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్ లో శనివారం ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి నాయకులు కాలనీలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ బీద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివాసముండే ఇందిరమ్మ కాలనీ వంటి ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ, సరిపడా నీళ్లు అందక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే డ్రైనేజీ రోడ్ల పైన పారడం, చెత్త వలన దోమల సమస్య విపరీతంగా ఉన్నా ఫాగింగ్ చేయకపోవడం ద్వారా దోమల వలన కాలనీ ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. వివిధ బ్లాక్‌ల వద్ద కరెంటు స్తంభాలు నుండి వెళ్లే వైర్లు వివిధ బ్లాక్‌ల బాల్కనీల వద్ద ఉన్నాయని వీటి వలన గతంలోనే దాదాపు నలుగురు కరెంటు షాక్ తగిలి మరణించిన సంఘటనలు ఉన్నప్పటికీ తగిన చర్యలు చేపట్టడంలో కార్పొరేషన్ పాలకమండలి విఫలమైందని మడ్డిపడ్డారు. ఇందిరమ్మ కాలనీలోని సర్వే నెంబర్ 233లో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రవేట్ సర్వే నెంబర్ పేరుతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వెంటనే ఆ ప్రభుత్వ భూమిలో సర్వే చేసి కాపాడి దానిలో బడుగు

పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న బిజెపి శ్రేణులు

బలహీన వర్గాల ప్రజల పిల్లలు చదువుకోవడానికి అవసరమైన అంగన్వాడీ కేంద్రాన్ని, పార్కును, దేవాలయాల నిర్మించాలని ఇందిరమ్మ కాలనీ ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్, లీగల్ సెల్ కన్వీనర్ శేషారావు, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, సీనియర్ నాయకులు కాసాని నరసింహ, సురేష్, వెంకటేష్ ముదిరాజ్, కౌశిక్ నాయుడు, సంతోష్, కూన ప్రసాద్, యాదయ్య, ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

మార్చి 1 నుంచి 13 వరకు" నైమిషారణ్య పరిక్రమణ "

హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:

ప్రపంచంలో మానవ జీవితం ఉత్కృష్ట మైందని, మోక్ష మార్గానికి నైమిషారణ్య పరిక్రమణ అద్భుతమని నైమిషారణ్యం వేదవ్యాస పీఠాధీశులు అనిల్ కుమార్ శాస్త్రి అన్నారు. నైమిషారణ్య పరిక్రమణ మహోత్సవంలో పాల్గొనేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు ఆయన శనివారం హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నైమిషారణ్య పరిక్రమణ జరుగుతుందని లక్షలాది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మోక్ష పుణ్య ప్రాప్తి పొందాలని పిలుపునిచ్చారు. సత్య యుగంలో ప్రజా శ్రేయస్సు లోక కళ్యాణం కోసం తన శరీరాన్ని దానం చేసిన దధీచి మహర్షి 88 వేల మంది ఋషులకు, 33 కోట్ల మంది దేవతలకు ప్రదక్షిణ చేశారని, అదే సంప్రదాయంగా పుణ్య ప్రాప్తి కోసం 84 కోసుల అతి ప్రాచీన పరిక్రమణ కొనసాగుతున్నదని ఆయన వివరించారు. ఈ పరిక్రమణ కార్యక్రమంలో ఋషులు, సాధువులు, గురువులు కూడా భక్తులతో కలసి పాల్గొంటారని, మనసుతో పాటు సంపద ఆరోగ్యం వృద్ధికి దోహదపడుతుందనేది భక్తుల నమ్మకం అని తెలిపారు. పరిక్రమణ మహోత్సవం ప్రతి రోజు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీర ధర్మేంద్ర స్వామి, అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ, రంజిత్ కుమార్ దీక్షిత్, కృష్ణవేణి శరకోపన్

ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వసతి గుడారాలకు చేరుకుంటారని చెప్పారు. భక్తులకు బోలెరో వాహనాలు ఏర్పాటు చేస్తారు. వసతి భోజన సౌకర్యం తో పాటు సాయంత్రం నుంచి కీర్తనలు, భజనలు, ప్రవచనాలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ దీక్షిత్ తెలిపారు. ఈ సమావేశంలో కర్ణాటక మాణికేశ్వరి మాతాజీ శిష్యులు వీర ధర్మేంద్ర స్వామి, వేదవ్యాస పీఠం అధికార ప్రతినిధి కృష్ణవేణి శరకోపన్ పాల్గొన్నారు

ఎస్సీవర్గీకరణ సామాజిక న్యాయానికి విరుద్ధం : మాల జెఎసి నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:

ఎస్సి వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించి, మూడు గ్రూప్లుగా ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని సమంతా సైనిక్ దళ్ నేత దిగంబర్ కాంబ్లే, మాల సంక్షేమ సంఘం నేతలు బత్తుల రాంప్రసాద్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అసెంబ్లీలో ఈ నెల 4న కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని నిరసిస్తూ వర్గీకరణ బిల్లు పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా దింగబర్ కాంబ్లే రాంప్రసాద్ మాట్లాడారు. కులగణన నివేదిక తప్పుల తడకగా ఉన్నదని, సామాజిక న్యాయాన్ని ఖూనీ చేయడమేనన్నారు. వర్గీకరణ బిల్లు ఆమోదం అనంతరం ఈ నెల 4న సామాజిక న్యాయ దినంగా ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న సుప్రీం ఆదేశాలను సిఎం రేవంత్ పాటించలేడన్నారు. సైంటిఫిక్ ఆధారాలు లేకుండా మాల

బిల్లు పత్రాలను దహనం చేస్తున్న జేఏసీ నేతలు

లపై విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా చేసిందేమీలేదన్నారు. సీఎం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం పట్ల మాలల సత్తా చూపిస్తామని, త్వరలోనే సామాజిక విద్రోహం దినం పేరిట బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో జెఏసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ రమేష్, చెరుకు రాంచందర్, సీనియర్ దళిత నేత భావన సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం అభినందనీయం

-లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేశ్

కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.నగేశ్, పేరి నాగేశ్వరరావు తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా వసతి సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.నగేశ్ అన్నారు. ఇందులో భాగంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది ఈ క్లబ్‌కు నాయకత్వం వహించిన పేరి నాగేశ్వరరావు అభినందనీయులు అని అన్నారు. లైన్స్ క్లబ్ హైదరాబాద్ శతాబ్ది, కొత్తపేటలో ఉన్నటువంటి ప్రభుత్వం ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను రెండింటిని దత్తత తీసుకొని గత ఏడు సంవత్సరాల నుండి కూడా ఇథోధికమైనటువంటి వసతులు కల్పిస్తూ, విద్యార్థులు అందరినీ ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దడంలో చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో పి.నగేశ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ దుర్గాప్రసాద్, పేరి నాగేశ్వరరావు, కందాల శ్రీనివాస్, డాక్టర్ కే సిహెచ్ ఏవిఎస్ మూర్తి, బొగ్గరపు భాగ్యలక్ష్మి మ పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

దారుషిఫా వద్ద మిఠాయిలు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,వీరామణి,లక్ష్మీ

చార్మినార్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం బిజెపి నాయకులు చార్మినార్ నియోజకవర్గం దారుషిఫా వద్ద ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సి.క్రిష్ణాయాదవ్ మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్ర బిజెపి మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,బిజెపి నాయకులు పి. వీరామణి,ధశరథ్ లక్ష్మీ,దినేష్ అంబారీ,అలీ గుట్టీ,నిశార్ అహ్మద్, షబ్బీర్ అలీ,నాయకులు దారుషిఫా వద్ద నిర్వహించిన బిజెపి విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు.

ఉచితంగా సంగీతం నృత్య శిక్షణ

సంగీత గురువు సంయుక్త లను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త: అభిలాష వున్నవారికి ఉచితం గా సంగీతం నృత్య శిక్షణ ఇస్తున్నామని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అన్నారు. శనివారం రాత్రి త్యాగరాయ గానసభ నిర్వహణలో ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సంగీత, సాహిత్య కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమం గానసభలోని కళాసంగీత నాట్యకళావేదికలో శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ గానసభ లలిత కళలకు నిత్యం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సంగీత గురువు సంయుక్త బృందం ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కార్యక్రమం అద్భుతంగా సాగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ గాయకుడు చింతలపూడి త్రినాథరావు, ప్రముఖ గాయకుడు కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్డీఓ భీమ్‌రెడ్డి గుండె పోటుతో హఠాన్మరణం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం పని చేసి ఎమ్మార్వోగా, ఆర్డీఓగా విశేష సేవలు అందించిన నందిగామ భీమ్‌రెడ్డి హఠాన్మరణం చెందారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. పదవీ విరమణ పొంది విశ్రాంత జీవితం గడుపుతున్న ఆయన చైతన్యపురిలోని తన నివాసంలో శనివారం ఉదయం గుండెనొప్పితో ఒక్కసారిగా కుప్పకూలారు. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన అక్కడి వైద్యులు అప్పటికే భీమ్‌రెడ్డి మృతి చెందినట్లు నిర్ధారించారు. చాలా కాలం పాటు రెవెన్యూ శాఖలో పని చేసి మంచి పేరు తెచ్చుకున్న కొడంగల్ పెద్ద నందిగామకు చెందిన భీమ్‌రెడ్డి చాలా మందికి సుపరిచితుడు. 1986-96 మధ్యలో రెండు పర్యాయాలు సరూర్‌నగర్ మండల ఎమ్మార్వోగా ఆ తర్వాత బాలానగర్, రాజేంద్రనగర్, శంకర్‌పల్లి తహసీల్దార్‌గా పని చేసి పదోన్నతి పొంది ఆర్డీఓగా చేవెళ్ళ, భువనగిరి రెవెన్యూ డివిజన్లలో పని చేశారు. అనంతరం హైదరాబాద్ ఈస్ట్ జోన్ యుఎల్‌సి (అర్బన్ ల్యాండ్ సీలింగ్) కమీషనర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. ఆకస్మిక మరణం పొందిన భీమ్‌రెడ్డి అంత్యక్రియలు సోమవారం ఉదయం దిల్‌సుఖ్‌నగర్ చైతన్యపురి సమీపంలోని వివేకానందనగర్ (వివి నగర్) స్మశానవాటికలో జరుగుతాయని ఆయన కుమారుడు నారాయణరెడ్డి తెలిపారు.

విద్య వైజ్ఞానిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను అలవర్చుకోవాలి

- పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

విద్య వైజ్ఞానిక సాంకేతిక రంగాల నైపుణ్యాలను విద్యార్థులు అలవర్చుకుని ముందుకు సాగాలని పెద్దపల్లి లోకసభ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబబేద్కర్ కళాశాలలో 'అనివాల్ డే సెలెబ్రెటీన్స్' శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా గడ్డం వంశీకృష్ణ హాజరై మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి గారి ఫోటో కి పువ్వుల మాలతో ప్రభించారు, దీనికి ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో మంది ఈ కళాశాల లో చదువుకొని ఉన్నతమైన స్థానాలకు చేరుకున్నారు, అని మన రాష్ట్రంలో మొదటి స్థానం లో మన పిల్లలని చూడాలని వుంది అని అందరూ మంచి మార్కు లతో పాస్ అయి కళాశాలకు మంచి పేరు తీసుక రావాలని తెలియజేసారు , విద్యార్థి దశలోనే సమాజాన్ని చదువుతూ ఒక స్థిర లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకై నిరం తర శ్రమ పట్టుదల కలిగి ప్రయత్నం చేయడం ద్వారా గొప్ప విజయాలను సాధించవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ విద్యార్థులతో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో పాల్గొని తమ తండ్రి గడ్డం వెంకట్ స్వామి దూర దృష్టితో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాల యాలను స్థాపించారన్నారు. ఫలితంగా వేలాదిగా విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. విద్యా సంస్థల చైర్మన్ వివేక్ వెంకటస్వామి, కరస్పాండెంట్ సరోజ వివేక్ ఎలాంటి సహాయ సహకారాలనైన అందించడానికి సిద్ధంగా

వైజ్ఞానిక సాంకేతిక ప్రదర్శనను తిలకిస్తున్న పెద్దపల్లి లోకసభ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ

ఉన్నామన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ విష్ణు ప్రియ, ప్రిన్సిపాల్ విఠలాచారి, వైస్ ప్రిన్సిపల్ రాధా రాణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏవో కిరణ్ కుమార్, జూనియర్, డిగ్రీ ,లా, ఎంబీఏ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం సేవ్ ఎన్విరాన్మెంట్ అనే అంశం పై కళారూపాల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని అందరిని అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన ఫుడ్ కోర్టులలోని ఆహార పదార్థాలను ,చేతివృత్తుల ద్వారా తయారు చేయబడిన అనేక రకాల వస్తువులను ప్రదర్శించడమే కాకుండా వాటిని విక్రయం ద్వారా విద్యార్థులు వ్యాపార మెలకువలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తల లక్షణాలను అలవర్చుకుంటారని సందర్శకులు తెలిపి విద్యార్థులను మెచ్చుకున్నారు . జాతీయ గీతంతో ఈ కార్యక్రమం ముగించారు.

విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో రాణించేలా ప్రోత్సాహించాలి

గాయిత్రినగర్‌లోని మెఘా స్కూల్‌లో తైక్వాండ్ బెల్ట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు.

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

చిన్ననాటి నుంచే విద్యార్థులు చదువుతో పాటు వారు ఎంచుకున్న రంగాల్లో ప్రోత్సహం అందిస్తే భవిష్యత్‌లో రాణించగలుగుతారని మెఘా స్కూల్ చైర్మన్ రఘువీర్‌నాథ్ అన్నారు. శనివారం గాయిత్రినగర్‌లోని మెఘా స్కూల్‌లో తైక్వాండ్ బెల్ట్ పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషల్ రిఫరీ సంజయ్ ఎగ్జామినగర్‌గా వచ్చారు. పాఠశాలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించటం జరుగుతుందని తైక్వాండ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తైక్వాడ్ కోచ్ అష్రఫ్, పాఠశాల ప్రిన్సిపల్ సుచిత్ర పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

మహిళలకు కుట్టుమిషిన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం,ఎమ్మెల్సీ వాణీదేవి.

బేగంపేట ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.శనివారం బేగంపేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాధవరం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి తో కల్సి పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ముందుగా శ్యాంలాల్ బిల్డింగ్ ఎరుకల బస్తీలో కమ్యూనిటీ హాలు పనులను పరిశీలించిన అనంతరం పూర్తి అయిన కమ్యూనిటీ హాలును స్థానికులకు అప్పగించారు.అనంతరం ప్రకాశం నగరన రోడ్డు పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖార్డు సంస్థ వ్యవస్థాపకులు సుమన్ మల్లాది, మంజులత ల ఆధ్వర్యంలో బ్రాహ్మణవాడీ రమానంద మెమోరియల్ సెంటర్‌లో 40మంది మహిళలకు శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్సీ సురభి వాణీదేవితో కల్సి కుట్టు మిషిన్లు అందజేసారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పి.సురేష్ యాదవ్,నరేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కందిమళ్ళ ప్రతాప్‌రెడ్డి గ్రంథాలు ఆవిష్కరణ

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న జి.హరగోపాల్, కె.శ్రీనివాస్. చిత్రంలో నిఖిలేశ్వర్, ఎస్వీ సత్యనారాయణ తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తెలుగునాట తలెత్తిన సకల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాల్లోనూ, నిర్ణయాత్మక పాత్రను నిర్వహించిన మహోద్యమం 'భారత కమ్యూనిస్టు ఉద్యమం' అని పలువురు కమ్యూనిస్టు నాయకులు, ప్రముఖులు కొనియాడారు. ఈ మేరకు శనివారం నారాయణగూడలో స్వాతంత్ర్య సమర యోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమళ్ళ ప్రతాప్‌రెడ్డి రచించిన రెండు గ్రంథాల ఆవిష్కరణ సభ ప్రముఖ విప్లవ కవి, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నిఖిలేశ్వర్ అధ్యక్షతన ' భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఉద్యమ ప్రస్థానం' అనే గ్రంథాన్ని మానవ హక్కుల వేద

ధ్వజస్తంభం పునః ప్రతిష్టనలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ తోట కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

బాచుపల్లి విద్యార్థి మేఘాంశ్‌కు ప్రతిష్టాత్మక గౌరవం

మేఘాంశ్‌ను సన్మానిస్తున్న వీఆర్ఎస్ అండ్ వీజే స్కూల్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణశ్రీ

నిజాంపేట్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

వీఆర్ఎస్ అండ్ వీజే స్కూల్, బాచుపల్లి విద్యార్థి మేఘాంశ్ గౌరవ ప్రదమైన రిపబ్లిక్ డే క్యాంప్ (ఆర్‌డిసి-25)లో పాల్గొని జూనియర్ డివిజన్ (జేడీ) నేవీ విభాగంలో అఖిల భారత 4వ స్థానం సాధించాడు. ఈ శిబిరంలో మేఘాంశ్‌కు ప్రధాన మంత్రి నివాస సందర్శన, ప్రధానమంత్రితో ప్రత్యేక సమావేశంలో పాల్గొనే అవకాశం లభించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసాన్ని కూడా సందర్శించటం జరిగింది. హైదరాబాద్‌కి తిరిగి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మేఘాంశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను సాంస్కృతిక ప్రతినిధిగా ప్రాతినిధ్యం వహించి, మన ప్రాంత సంప్రదాయ వైభవాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించటం జరిగింది. ఈ విశేష విజయాన్ని పురస్కరించుకుని శనివారం వీఆర్ఎస్ అండ్ వీజే స్కూల్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణశ్రీ మేఘాంశ్‌ను సన్మానించి, ఘనంగా సత్కరించారు. పాఠశాల, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మేఘాంశ్‌కు అభినందనలు తెలిపారు. మేఘాంశ్ కోచ్ 2వ ఆఫీసర్ భాను ప్రకాష్ తన శిష్యుడి విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, అతని కృషిని, నిబద్ధతను ప్రశంసించారు. ఈ గౌరవం పాఠశాలకు, రాష్ట్రానికి ఎంతో గర్వకారణం మేఘాంశ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు.

పుత్ పాత్ వ్యాపారుల జీవనోపాధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే శ్రీ గణేష్

మారేడ్‌పల్లిలో ఫుట్‌పాత్ వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఫుట్‌పాత్ వ్యాపారుల జీవనోపాధికి ఆటంకం కలిగించేలా వ్యవహరించకూడదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శనివారం కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లి ప్రధాన రోడ్డు కిరువైపుల ఉన్న ఫుట్ పాత్‌లపై చిరు వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిని ట్రాఫిక్ పోలీస్‌లు ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. తోపుడు బండ్ల వ్యాపారులతో పాటు ఫుట్‌పాత్ పై చిరు వ్యాపారాలు కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి జీవనం పొందుతున్న వారి దుకాణాలు తొలగిస్తే వీధిన పడుతారన్నారు. ఫుట్ వ్యాపారులకు కొంత వెసులు బాటు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్, ట్రాఫిక్ ఎస్ఐ హరిశ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్, ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం నేత కె.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్వాన్ మహిళా అధ్యక్షురాలుగా మాధవి

నియామక పత్రాన్ని అందుకుంటున్న మామిడి మాధవి.

మెహిదీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా కార్వాన్ సబ్జిమండికి చెందిన మామిడి మాధవి నియమితులైనారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షులు ఉషాశ్రీ చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్నిఅందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మామిడి మాధవి మాట్లాడుతూ...కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా పార్టీలో మహిళలకు ప్రాధాన్యతమిస్తున్న కాంగ్రెస్ పార్టీని మహిళలు ఆదరిస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు, నియోజకవర్గ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ మంత్రి నర్సింగ్ రావ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి - ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మాజీ మంత్రి దివంగత డి.నర్సింగ్ రావ్ కంటోన్మెంట్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మాజీ మంత్రి నర్సింగ్ రావ్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పికెట్ లక్ష్మి నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయ కులు, సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

వంజగుట్ట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):

నిజాం వైద్య విజ్ఞాన సంస్థ, వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఉత్సవాలు శనివారం నిమ్స్ ట్రామా ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, వుమెన్ సేఫ్టీ వింగ్, తెలంగాణ ప్రభుత్వం డా: లావణ్య హాజరయ్యి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని ఎలాంటి ర్యాగింగ్ పాల్పడినా వారి యొక్క విద్య, కరియర్, జీవితం పై ప్రభావం చూపుతుందని, చట్టం చాలా కఠినంగా ఉంటుందని చెబుతూ దశాబ్దాల చరిత్ర గల నిజాం వైద్య విజ్ఞాన సంస్థ ప్రతిభను మరింత ఇనుమడింప చేసే పనులు చేయాలి అని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడ రాదని సెలవు ఇచ్చారు. అమ్మాయిలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఏ విధమైన ర్యాగింగ్ కు ఎవరు పాల్పడినా యాంటీ రాగింగ్ వింగ్ కి లేదా మీ ప్రిన్సిపాల్ కి ఫోన్ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ డా బీరప్ప మాట్లాడుతూ నిమ్స్ లో గత 35 సంవత్సరాలుగా ఈ ప్రతిష్టాత్మక సంస్థ లో వివిధ స్థాయిల్లో పనిచేసానని, సంస్థలో ఇంతవరకు ఎలాంటి ర్యాగింగ్ చర్యలు చోటు చేసుకోలేదని తెలిపారు. ఈ సంస్థలో మీకు సీటు రావడం అదృష్టమని, ఇక్కడ స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఎక్విప్మెంట్ అధునాతన సిటీ, ఎమ్మారై, లాబరేటరీ ఎక్విప్మెంట్, రోబోటిక్ యంత్రాలు ఉన్నాయని, అనుభజ్ఞులైన సాంకేతిక సిబ్బంది, ఎక్సలెంట్ ఫ్యాకల్టీ ఉన్నారని, త్వరలోనే కృత్రిమ మేధని నిమ్స్ సంతరించుకోనున్నదని చెప్పారు. విద్యార్థులకు మున్ముందు ఎన్నో అవకాశాలు ఉన్నాయని త్వరలోనే మరో రెండు వేల బెడ్స్ తో ప్రక్కనే నిమ్స్ కొత్త ఆసుపత్రి ప్రారంభమవుతుందని అందులో సాంకేతిక నిపుణులకు విశాలమైన అవకాశాలు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డా: లీజా రాజశేఖర్, అసోసియేట్ డీన్ డా: రాంరెడ్డి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ గారు స్వాగత ఉపన్యాసం చేసారు. ముఖ్య అతిథి డా: లావణ్య వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఇంకా కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, టెక్నికల్ కోఆర్డినేటర్స్ శ్రీనివాస్, భరత్ భూషణ్, శ్రీధర్, దుర్గ, లక్ష్మణ్ , దాదాపు మూడు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న బిజెపి

సంబరాలు చేసుకుంటున్న బిజెపి శ్రేణులు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఢిల్లీలో చారిత్రాత్మక విజయం సాధించి, భారతీయ జనతా పార్టీ నూతన అధ్యాయం సృష్టించిన సందర్భంగా సుమారుగా 50 శాతం ఓట్లతో 47 సీట్లు గెలుచుకొని విజయకేతనం ఎగురవేసి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పార్టీ ఆఫీసు దగ్గర షాపూర్ నగర్ ఎక్స్ రోడ్డులో బాణసంచా కాల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారితోపాటు రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శంకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎంస్ వాసు, 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, పత్తి రఘుపతి, దుర్యోధన రావు, దారం సాయి, డివిజన్ అధ్యక్షులు కేశవ్ యాదవ్, సురేష్ గౌడ్, పులి బలరాం, సంగీత, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాష్ట్ర జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

అన్ని రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించాలి : బి.ఎన్.శ్రీనివాస్

జెబిఎస్ వద్ద నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ బిజెపి శ్రేణులు తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించాలని మహంకాలి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు తెలిపారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించినందుకు సంతోషం వ్యక్తం చేసూ్తా శనివారం సికింద్రాబాద్ జెబిఎస్ సమీపంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్,విశాలిని, వీరవర్ధన్ గౌడ్, బానుక మల్లికార్జున్, నాగభూషనం రెడ్డి, హరి,సతీష్ కుమార్,రాయల్ కుమార్, జైపాల్ రాఘేశ్, శ్రావన్, అరుణ్, సచిన్,సంతోష్, ప్రతీక్ జైన్, పవన్,కిరణ్ పాల్గొన్నారు.

భారతీయులను అవమానిస్తే సహించేది లేదు - ఉస్మాన్ బిన్ అల్ హాజ్ రి

చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మెహిదీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :

ట్రంప్ సర్కార్ భారతీయులను అవమానిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ అల్ హాజ్ రి హెచ్చరించారు. అమెరికాలోని భారతీయుల చేతులకు సంకెళ్లు వేసి స్వదేశానికి పంపడాన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగారం వేణు గౌడ్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఉస్మాన్ బిన్ మాట్లాడుతూ... అమెరికా లోని భారతీయుల పట్ల ట్రంప్ సర్కార్ వివక్షను చూపిస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రంప్ సర్కార్ వ్యవహరిస్తుంటే భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే భారత ప్రభుత్వం స్పందించి భారతీయులపై జరుగుతున్న వివక్షను ఆపేందుకు కృషి చేయాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలకు ఉచిత వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

బస్తీలలో నివసించే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నీలిమా శ్రీనివాస్ తెలిపారు. ప్రతి నెల 9వ తేదీన నీలిమ9 పేరుతో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు.

ఫిజియో థెరపి ఆరోగ్యానికి ఎంతో మేలు : ఎమ్మెల్యే

అడ్డగుట్ట,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: తుకారాంగేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియో థెరపి సెంటర్‌ను శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నునొప్పి, కీళ్లనొప్పి, మోకాళ్లు శస్త్ర చికిత్సతో బాధపడుతున్న వారితో పాటు పక్షవాతం వచ్చిన వారికి ఫిజియోథెరపి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఫిజియోథెరపి అత్యాధునీక పరికరాలతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఫిజియోథె పిస్ట్ లాబాలు ఆశించకుండా మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్, డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్‌లో కండక్టర్ స్వరాజ్య లక్ష్మి గోల్డ్ మెడల్

కండక్టర్ స్వరాజ్య లక్ష్మిని అభినందిస్తున్న డిపో ఆర్టీసి ఉద్యోగులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ డిపోలో పనిచేస్తున్న మహిళా కండక్టర్ బి.స్వరాజ్య లక్ష్మి పరుగు పందెం రిలేలో 2 గోల్డ్ మెడల్స్, 400 మీటర్లలో సిల్వర్, తృతీయ స్థానంలో బ్రౌన్స్ ఎసాధించింది.గత నెల 31 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు కేరళలోని త్రిశూల్‌లో నిర్వహించిన నేషనల్ అథ్లెటిక్స్ టోర్నమెంట్స్‌లో స్వరాజ్య లక్ష్మి 2 గోల్డ్ మెడల్,1సిల్వర్, బ్రౌన్స్ సాధించినందుకు శనివారం కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి క్రిష్ణలతో పాటు ఉద్యోగులు ఆమెకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏడిసీలు బి.మల్లయ్య, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించనున్న లంకల దీపక్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఇటీవల ఆపార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడుగా నియమితులైన లంకల దీపక్ రెడ్డి అన్నారు. హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ బాధ్యతల స్వీకారం తీసుకుంటానని, ఈ నేపథ్యంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం సవేరా ఫంక్షన్ హాల్ నుంచి బర్కత్‌పురలోని పార్టీ కార్యాలయం వరకు బారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, మాసబ్‌ట్యాంక్, చింతలబస్తీ, ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం, నారాయణగూడ, బర్కత్‌పురలోని రాఘవేంద్రస్వామి మఠం మీదుగా బీజేపీ నగర కార్యాలయం వరకు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం పార్టీ నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు లంకల దీపక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతంరావులతో పాటు పార్టీ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరవుతారని తెలిపారు.

సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలంటూ పిజి విద్యార్థుల ఆందోళన

పీజీ కళాశాల ముందు ఆందోళన చేస్తున్న విధ్యార్థులు.

బేగంపేట ఫిబ్రవరి 8,ప్రభాతవార్త

సెమిస్టర్ పరిక్షలు వాయిదా వేయాలంటూ సికింద్రాబాద్ పీజీ కళాశాల విధ్యార్థులు శనివారం మధ్యాహ్నం పీ జీ కళాశాల బయటకు వచ్చి ఆందోళన చేసారు.ఈ నెలాఖరున జరగనున్న పరిక్షలను వాయిదా వేయాలని కోరుతూ వారు కళాశాల బయటకు వచ్చి నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. విషయం తెల్సుకున్న బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, బేగంపేట ఇన్స్పెక్టర్ చిర్ర రామయ్యలు పీజీ కళాశాల వద్దకు చేరుకుని విధ్యార్థులు శాంతి యుతంగా ఉండాలంటూ విజ్ఞప్తి చేసారు.ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయడంతో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లను న్నట్లు ఆందోళన విరమించాలంటూ విజ్ఞప్తి చేయడంతో వి ధ్యార్థులు శాంతించి ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా పీజీ కళాశాల వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా బేగంపేట పోలీసులు పటిష్ట మైన బధ్రతను ఏర్పాటు చేసారు.

పార్టీకోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి రంగరాజ్‌గౌడ్

ముషీరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:

బీజేపీ పార్టీ కోసం అహర్నిశలూ శ్రమించిన వ్యక్తి రంగరాజ్ గౌడ్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్‌లు కొనియాడారు. శుక్రవారం ఆర్‌టీసీ క్రాస్ రోడ్సులో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కవాడిగూడ గౌడ సంఘం అధ్యక్షులు రంగరాజ్‌గౌడ్ భౌతికకాయానికి కవాడిగూడలోని ఆయన స్వగృహంలో శనివారం వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ రంగరాజ్‌గౌడ్ అకాల మరణం ఎంతో విచారకరమని, ఆయన మరణం బీజేపీకి తీరని లోటని అన్నారు. పార్టీలో ముందు నుండి సామాన్య ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలు తెలుసుకుంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తూ అంచెలంచెలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీలో పదోన్నతులు పొందారని గుర్తు చేశారు. అనంతరం ఆయన నివాసం నుండి బన్సీలాల్‌పేట్ వరకు సాగిన అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. రంగరాజ్ మృతితో ముషీరాబాద్ నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రంగరాజ్‌గౌడ్ మృతికి సంతాపంగా కవాడిగూడలోని షాపు యజమానులు షాపులు మూసివేసి, స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కాసాని జ్ఞానేశ్వర్, కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాసయాదవ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, కవాడిగూడ గౌడ సంఘం నేతలు దూడల శంకర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్‌లు టి.ఇందిర, టి.రవీందర్, స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

రంగరాజాగౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు

: రాష్ట్ర విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్

సదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్ర విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్,చిత్రంలో మాజీ మంత్రి ఎం.శ్రీనివాసరావు తదితరులు

హైదరాబాద్,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచే విధంగా నిర్మాణాత్మక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ అన్నారు. అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కాంక్లేవ్-2025 పేరుతో జాతీయ సదస్సు శనివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం ఆంజయ్య హాల్లో నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ సివి రంజని, మల్లాడి నాగార్జున్, రిచర్డ్ కింగ్, అభిషేక్ దైజోడే, డాక్టర్ శైలజా, అవంతి కళాశాలల వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విద్యావకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధికి తొడ్పాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించడానికి అహర్నిశలు కష్టపడి చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆవంతి కళాశాలల అధ్యక్షురాలు ఎం. జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక,ఎండీ శ్రవణకుమార్, ఉపాధ్యక్షుడు నందీశ్, హెచ్ఆర్ డాక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ వెంకటరావు, సెక్రటరీ సాయి రాం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు ఎం.శ్రీనివాసరావు జ్ఞాపికలను ప్రదానం చేశారు.

అమరులైన మాదిగలకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ నేత బ్ర

సరూర్ నగర్ బిజెపి కార్యాలయంలో సంబరాలు

సంబురాల్లో పాల్గొన్న శ్రీవాణి తదితరులు

హుడా కాంప్లెక్, ఫిబ్రవరి 8 , ప్రభాతవార్త: ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా సరూర్నగర్ బిజెపి అధ్యక్షుడు నర్సింహారెడ్డి మిట్టపల్లి ఆధ్వర్యంలో సరూర్నగర్ బీజేపీ కార్యాలయంలో సంబరాలు నిర్వచించారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ముఖ్య అతిధిగా విచ్చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఢిల్లీ ఫలితాల్లో కమలాన్ని వికసించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో ఎన్నికల ఫలితాల్లో చీపురుతో ఆప్ , కాంగ్రెస్ ని ప్రజలు ఉడిచేసారని అన్నారు. దేశ ప్రజలు అందరు మోడీ గారి పాలనను సమర్ధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు పున్నా గోవర్ధన్, సీనియర్ నాయకులు కట్ట జైన్ బాబు, కాటం రాజు , నరసింహమూర్తి , నందకుమార్ , పుణ్ణ భాస్కర్, దిలీప్, శ్రీకాంత్, కట్ట రాజేష్, ప్రదీప్, కోటి, వినయ్, స్టీవెన్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చదనంపై మరింత ప్రాధాన్యత

- కార్పొరేటర్ ప్రభుదాస్

మీర్పేట్ డివిజన్లో అధికారులతో కలిసి వర్యటిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్..

కుషాయిగూడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రీనరీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుత్వ పేర్కొన్నారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మతు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయ్ లింగారావ్ వర్కి ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు చారి రామ కృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు భాను శ్రీ రాగ్ని, రాఘవం, కతన్య తదితరులు

ఉప్పల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు శ్రీమతి పావని శ్రీలత ప్రసాద్ గారి శిష్య బృందం చే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రంగపూజ, శ్రీ గణపతిమ్, విన్నపాలు, నమశ్శివాయ, జతిస్వరం, ఇదిగో భద్రాద్రి , దశావతర శబ్దం, మొదలైన అంశాలను మంగి పూడి భాను శ్రీ రాగ్ని, శ్రీదేవి, అలేఖ్య రెడ్డి, జెస్సికా, కైవల్య, సుదీక్ష, నమ్రత, మహతి,నక్షత్ర, స్నిగ్ధ, సాయి కృతిక, హంసిని, అనేక, హాషిక, జోషిక, షాలిని, నిశిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

వీరన్నగుట్టపై భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు : కొప్పుల నర్సింహారెడ్డి

కాలనీప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

హయత్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వీరన్నగుట్టపై శివాలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఆయన శివాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాదాయ శాఖ నుంచి వస్తున్న నిధులకు తోడు సమీప కాలనీవాసులు ధన, వస్తు రూపేన అందిస్తున్న సహకారంతో ఎంతో ప్రాచీనమైన శివాలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతేడాది లాగానే వీరన్నగుట్ట మీదకు వాహనాలు వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని, దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం టెంట్లు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడానికి జీహెచ్ఎంసీ, పోలీసుల అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. దాతలు మందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శివాలయ నిర్వాహకులు, శివదిక్షాస్వాములు, స్వాతి రెసిడెన్సీ, అంజలి రెసిడెన్సీ, షిరిడీసాయి కాలనీ, శివంహిల్స్, పవనగిరికాలనీ, చండేశ్వరికాలనీ, లక్ష్మిభవానీ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బిజెపి విజయంతో సంబురాలు

బాణాసంచ కాలుస్తున్న బీజేపీ నాయకులు

హయత్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన సందర్భంగా పార్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గాంగానీ శ్రీను ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... త్వరలోనే తెలంగాణలో సైతం బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, వస్పరి వెంకటేష్, జంగం పాల్గొన్నారు.

మునగనూరులో వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

-పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,మల్ రెడ్డి రాంరెడ్డి

తుర్కయంజాల్ ఫిబ్రవరి8,ప్రభాతవార్త : శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ నిర్మిస్తున్నామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. శనివారం వారు మాట్లాడుతూ. సుమారు 8 ఎకరాలలో నిర్మించబడ్డ ఆలయ నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఆలయ నిర్మాణానికి తరలివచ్చిన భక్తులకు నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భక్తులందరికీ అభినందనలు తెలియజేసినారు. మునగనూర్ నుండి తొర్రూరు రోడ్ లో అత్యంత ఎత్తైన ప్రాంతంలో శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి సంకల్పించిన మల్ రెడ్డి రంగారెడ్డి కి భక్తులు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ...అదేవిధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలు నెరవేరేలా ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, వారికి తోడ్పాటుగా ఉన్న టీజీఆర్డీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మరియు,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి యాదిరెడ్డి ...ఆ వేంకటేశ్వరుడు మరింత సంకల్పాన్ని అందచేయాలని అన్నారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వారికి కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా చుట్టుప్రక్కల ఎక్కడా లేనివిధంగా మునగనూర్ లో ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయం శ్రీ వెంకటేశ్వరుడు ఆలయ నిర్మాణం ఎంతో ఎత్తయిన ప్రదేశంలో ఏర్పాటు చేసినందుకు భక్తులు రాబోయే రోజుల్లో తిరుపతి వెంకటేశ్వర స్వామి కంటే ఈ ప్రాంతంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి,మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, భాస్కర్ చారి, తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కూర్మ మంగమ్మ శివకుమార్, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,వరికుప్పల సుధాకర్,సామ భీమిరెడ్డి, పూజారి శంకరయ్య,కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రేవెల్లి యాదగిరి, డాక్టర్ రాగ్యా నాయక్, దోమల పల్లి సంగీత మోహన్ గుప్తా, నక్క శివలింగం గౌడ్, సువర్ణ రాజు గౌడ్, లక్ష్మయ్య, అంజయ్య, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బుచ్చి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు తగవు : బిఆర్ఎస్ నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చింతల రవికుమార్,ఆనంద్ రాజ్.

వనస్థలిపురం. ఫిబ్రవరి.8.ప్రభాతవార్త : ఎవరు అవినీతి పరులో ఎల్.బి.నగర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ టి.పి.సి.సి. ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ.ఎం.పి. మధుయాష్కీ గౌడ్ కు సవాలు విసిరారు. శుక్రవారం మధుయాష్కీ గౌడ్ వనస్థలిపురం డివిజన్ లో కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే ,అతని అనుచరులు అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నారనే విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.శనివారం అభ్యుదయ నగర్ లోని చింతల నివాసంలో బి.ఆర్.ఎస్. ఉపాధ్యక్షుడు ఆనంద్ రాజ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి కుమార్ మాట్లాడుతూ మధుయాష్కీ గౌడ్ ను నిజామాబాద్ ప్రజలు తిరస్కరిస్తే,ఎల్.బి.నగర్ ప్రజలు గడచిన ఎన్నికల్లో మూడవ స్థానంలో ఉంచిన విషయాన్ని మధుయాష్కీ గుర్తు చేసుకోవాలన్నారు.10 సంవత్సరాల పాలనలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే పై గానీ, అతని అనుచరుపై గాని ఎక్కడ అవినీతి ఆరోపణలు లేవని,అమావాస్య, పున్నమి కి ఒకసారి నియోజక వర్గానికి వచ్చే యాష్కి కి ఎమ్మెల్యే ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.కాంగ్రెస్ పాలనలో నియజక వర్గంలో పోస్టింగ్ ల విషయంలో అధికారుల నుండి ముడుపులు తీసుకున్న విషయం అందరికి తెలుసని ఆరోపించారు. ఇకనైనా ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని చింతల హితవుపలికారు.

హిందూ సంప్రదాయ పద్ధతిలో శివయాత్ర

శివ యాత్ర నిర్వహిస్తున్న సేవా సమితి సభ్యులు

హుడా కాంప్లెక్, ఫిబ్రవరి 8 , ప్రభాతవార్త: త్రైత సిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక , హైదరాబాద్ కమిటీ సభ్యురాలు సి ఎచ్ లక్ష్మమ్మ శుక్రవారం రాత్రి సత్తు పోవడం జరిగింది. దైవ జ్ఞాన పద్ధతిలో చనిపోయిన ఆమె పార్థివ దేహానికి కుటుంబ సభ్యులు విశ్వనాథం, గిరి, మధు బాబు, హేమ లత, నవ్య, చైతన్య, ప్రవీణ్, మహేశ్ శివ యాత్ర నిర్వచించారు . పవిత్రమైన ఈ శివ యాత్ర కార్యక్రమం లో భాగంగా , హైదరాబాద్ కమిటీ, భువనగిరి కమిటీ, జనగామ కమిటీ, సభ్యులు దేవేంద్ర, ధన్వంతరి, శ్రీనాథ్, తిరుమలేశ, ధన్వంతరి, సుధీర్, కుమార్, జనార్ధన్ రావూ, నీలిమ ,విద్య, పవన్ కుమార్. పెద్ద ఎత్తున 200 మంది పైగా పాల్గొనడం జరిగింది. శివయాత్ర కార్యక్రమం లక్ష్మమ్మ గారి నివాసం చైతన్య పురి సాయి నగర్ కాలనీ నుండి సత్య నారాయణ పురం మెయిన్ రోడ్ వివేకానంద నగర్ స్మశాన వాటిక వరకు జరిగింది. ఈ సంధర్భంగా అద్యక్షుడు సి ఎచ్ గిరి మాట్లాడుతు హైందవ సాంప్రదాయం ప్రకారం ఆధ్యాత్మిక విధానంలో ప్రతి మనిషి శరీరంలో పరమాత్మ, ఆత్మ, జీవాత్మ లు ఉంటాయి.ఎవరైనా చనిపోయిన సందర్భంలో జీవుడు, ఆత్మ ఇద్దరూ వెళ్ళిపోతారు.అప్పుడు ఆ శరీరంలో సర్వవ్యాపి అయిన దేవుడు మిగిలి ఉండును.అప్పుడు ఆ శరీరం ను శివము అని అంటారు. ఖననం చేసే వరకు జరిగే ప్రక్రియ ను శివ యాత్ర అంటారు.సాక్షాత్తు శివుడికి చేసే పూజలు చేసినట్లు చేసి ఎంతో పవిత్రంగా తెల్ల వస్త్రాలు ధరించి భక్తులు శివ యాత్రలో పాల్గొన్నారు. ఇది ఎంతో గొప్పగా పూర్వీకులు తెలిపిన విధానం ఇప్పుడు ప్రబోధాశ్రమ గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య గ్రంథాల మూలంగా ఇందూ జ్ఞాన వేదిక ద్వారా తిరిగి హిందూ సంప్రదాయం ఆచరణ మొదలైంది అని ఆయన తెలియజేసారు.

వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం



ఆలయ వార్షికోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ మాజీ ఛైర్పర్సన్ పట్నం సునీతా మహేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న సామల మందిర్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. సరూర్‌నగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి ఆధ్వర్యంలో ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి ఏడాది గడిచిన సందర్భంగా సామల ప్రవీణ్‌రెడ్డి, సామల కుటుంబీకులు ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన దేవాలయంలో కొలువుదీరిన హనుమంతునికి వేద పండితుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుండి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా యాగాన్ని కూడా భక్తి శ్రద్ధలతో జరిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామల మందిర్ శ్రీ అభయాంజనేయ సా వమి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌ప ర్సన్, వికారాబాద్ జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ ఎమె ల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, రంగారెడ్డి జడ్పీ వర్చ్ కమిటీ మాజీ సభ్యుడు, సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి, టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, బాలాపూర్ మాజీ సర్పంచ్ గుండోజు రఘునందనాచారి, సరూర్‌నగర్ మాజీ వైస్ ఎంపిపి కందాల బాబు, బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, జిల్లెలగూడ మాజీ సర్పంచ్ జిల్లెల వనితా నరేందర్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, దొంతుల సుధాకర్‌రెడ్డిలతో పాటు పలువురు హాజరై హనుమంతునికి పూజలు చేశారు.

ఢిల్లీలో బిజెపి గెలుపు.. బడంగ్‌పేట్‌లో సంబరాలు

బడంగ్‌పేట్‌లో సంబరాలు చేస్తున్న బిజెపి నాయకులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: దేశ రాజధాని ఉన్న ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంపై మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరిపాయి. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ 1, 2 పార్టీ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డిల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో మాదిరిగానే తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగు రాంరెడ్డి, నడికుడ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి,గడ్డం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి, కొంతం సంపత్‌రెడ్డి, రేసు నర్సింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, రామోజీ శ్రీశైలంచారి, గౌర శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన, చిత్రం శ్రీనివాస్, కుంటి భాస్కర్, నివేదితలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ శ్రేణుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

12న శ్రీ విజయదుర్గ మల్లేశ్వర స్వామి కళ్యాణం

సైదాబాద్‌లోని శ్రీ విజయదుర్గ మాత దేవాలయం

సైదాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని శ్రీ విజయదుర్గ మాత దేవాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు శ్రీ విజయదుర్గ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ మంగళవారం సాయంత్రం 7 గంటలకు ఓగ్గు కళాకారుల బృందంతో గంగ, పుట్ట పూజ, గంగతెప్ప కార్యక్రమం నిర్వహించనున్నారు. 12వ తేదీ బుధవారం ఉదయం 4 గంటలకు చండీ హోమం, ఉదయం 11.15కు శ్రీ విజయదుర్గ మల్లేశ్వర స్వామి కళ్యాణం, మధ్యాహ్నంనఅన్నప్రసాదం పంపిణీ, అనంతరంన సదర్ పట్టం, సాయంత్రం శ్రీ విజయదుర్గ మల్లేశ్వర స్వామి వారి ఊరేగింపు, 13వ తేదీ గురువారం సాయంత్రం అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందని నిర్వాహకులు సునీల్‌రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు.

సైదాబాద్‌లో బిజెపి నాయకుల సంబరాలు

సైదాబాదో స్వీట్లు పంచుతున్న బిజెపి నాయకులు

సైదాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించడంతో సైదాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సూరజ్ అప్పింగికర్ ఆధ్వర్యంలో న్యూ సైదాబాద్ కాలనీలో స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, లింగాల హరిగౌడ్, డివిజన్ అధ్యక్షుడు సూరజ్‌లు మాట్లాడుతూ దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ప్రధాని నరేంద్రమోడికి మద్దతు పలుకుతున్నారని, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి విజయకేతనం ఎగురవేయడమే దీనికి నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో కూడా బిజెపి అధికారంలోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ జాయింట్ సెక్రెటరీలుగా మధు, కమలాకర్

మధు, కమలాకర్ లను సన్మానిస్తున్న వీరయ్య

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీల ఎన్నిక శనివారం జరిగింది. పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఎల్బీనగర్ నియోజక వర్గం నాయకుడు తగరం సైదులు ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీగా నాగెల్లి మధు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ సెక్రెటరీ సుర కమలాకర్ లను ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రెటరీలుగా ఎన్నికైన మధు కమలాకర్ల లను పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వీరయ్య, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దార్ల అజయ్ నేతృత్వంలో వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అబ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు దాసరపు చిరంజీవి, సుమన్, ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముదిరాజ్ రాజ్యాధికారం కోసం నడుం బిగించాలి :కటకం

ఐక్యతను చాటుతున్న కటకం నర్సింగరావు, లక్ష్మీనారాయణ

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మన ఆలోచన ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే వివిధ కుల సంఘల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా నాగోల్ లోని మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం పోల్కం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కుల సంఘాలు ఏకతాటిపై నడిచి నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం నడుంబిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ ముదిరాజ్, కే.దేవేందర్, దింత ఆనందం, పృద్విరాజ్ ముదిరాజ్, అమరేందర్ ముదిరాజ్, ఎస్. రవీందర్ ముదిరాజ్, వివిధ రంగాలలోని ప్రముఖులు హాజరయ్యారు.

జగన్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

జగన్ ను పరామర్శిస్తున్న అరవింద్ శర్మ

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్ నాయకున్ని మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట అరవింద్ శర్మ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు ముచింతల జగన్ కి గురువారం గుండెపోటు రావడంతో అపోలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. చికిత్సలో భాగంగా వైద్యులు ఆయనకు స్టంట్ వేయడం జరిగిందని అరవింద్ శర్మ తెలిపారు. జగన్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలు శ్రీ, జాహేద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి ప్రత్యంగిరా దేవి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మునిపల్లె శ్రీనివాస్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతి మహాస్వామి వారి ఆశీస్సులతో ఆర్కేపురంలోని కర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 17 నుండి 19 వరకు నిర్వహిస్తున్నామని ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం దేవాలయంలో భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారికి ఉదయం 6.30 లకు 18 విశేష ద్రవ్యాలతో అభిషేకము, 10 గంటలకు మహిళలతో కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి విశేష అలంకరణ, రాత్రి 8 గంటలకు మహా నక్షత్ర హారతులు తదితర కార్యక్రమాలు నిర